13629

అహింసాపరమోధర్మః.

జంటనారాయణశతకము

శ్రీగంగధారలుపుట్టినా శ్రీకరతుపాదములంచుచు
యోగంబులేభజనంబులై యొనరింపదేవగవారికి
వేగంబునాహృదయంబులో వివరింపదాసునిచేయుము
నాగంబరాధరసన్నుతా నారాయణా నారాయణా। ౧

భువినేనుమీపాదాబ్జముల్ పొగడంగలేనయ
కృష్ణమాధవమమ్ము నీకృపచూడుమీ దశజన్మధారణకారణా।
రవితేజమంగళమూర్తి వోరఘువీరనారదవందితా
నవమోహనా భవభంజనా నారా॥ నారా॥ ౨

పలుమారునీశుభనామముల్ పఠనంబుజేయగ నేరనే
కులహీనుని బహుపాపసంకలితుండనైతినినీవు నా।
వలనేరమెన్నగనేమయా వసుదేవనందనకృష్ణయో
ననుగన్నవా నన్నుబ్రోవవే నార॥ నారా॥ 3

పసులందునేనపకారినై బహుపాపసంకలితుండనై
ఇరవొందదేవరపాదముల్ హృదయంబునిల్పగజాలనే।
నరులందుదొండును గానివాడని నన్నుకన్నడచేయకే।
నరసన్నుతానన్నుబ్రోవవే నారా॥ నారా। ౪

సురులందుకొన్నవ్రతంబులో సులభంబులిచ్చినగానీ నా
యురవొందరోగములెల్లదా ఇదతుంచుభంగినిరేనునే।
నిరతంబునీభజనంబులై నిజభక్తిని యుక్తిని నిన్నుదా
నరసన్నుతానన్నుబ్రోవవే నారా॥ నారా॥ ౫

జగమెల్లనీయుదరంబులో జనియింపజేసినవాడవై
యొగడొందుబుద్ధినికొందరై యనుగణ్యబుద్ధినికొందరు।
తెగవెంచునీవెనుపక్షపాదము సుక్షివాడనుకొందరై
నగధారణ యిదియేమయా నారా॥ నారా॥ ౬

కాయంబునిల్కడనైననిన్ కడువేడుకొందురమిక్కిలిన్
తోయంబులోలినబూచలై దొరకొన్న సంసారాంధులై।
మాయంబుచేసినమిమ్మదా మదిసెంచువారికినేడుదా
న్యాయంబులెల్లనోకదా నారా॥ నారా॥ ౭

నెలకొప్పుపుల్లెలుజారగా నెలవొంక నెన్నుదురంగుగా
పరికింపనెంతయుజలగ్నలై పలుమారుపైచరింపగా।
సురతంబులిమ్మనవారిలో సుఖలీలనుండితివీవయా
నరకంబులో నన్ను ద్రోయకే నారా॥ నారా॥ ౮

జననంబులొట్టయుజేసియున్ జనరక్షకర్తవుగావుదా
ధనమందుకొందరురక్షులై తిగనిన్ను ఫ్రాంజలిచేసియున్।
ననువొందనెమ్మదినుండినన్ అతిభక్తిమ్రొక్కుచునిప్పుడున్
ననువంటిదీనునిబ్రోవవే నారా॥ నారా॥ ౯

హరిపుత్రుడ్రాసినవ్రాతకున్ నధికంబులేదనియందురే
పరికింపకాసికుడాదిగా బహుసంయమీశ్వరులందరు।
తనయందునీకృపలిగ్గియుం తపమందునెప్పుడునందురే
నరసన్నుతా నన్నుబ్రోవవే నారా॥ నారా॥ ౧౦

గానత్రిసంధ్యలుహోమముల్ గంగాదియాదిగనుండనా
తోయంబులాడగమిక్కిలిన్ దోసంబుపోవునేయుచుయా।
నీయాత్మచింతలుహోమమున్ నిజతీర్థయాత్రలుసత్రముల్।
న్యాయప్రకారముచేయవా నారా॥ నారా॥ ౧౧

పదమందుపద్యములందునీ భజనంబుచేయగనేరనే
యుడరొందునేలినవిన్నవా హృదయంబునిల్పగలేను నా
మదమందుపామరుడైననా మదినుండినన్నుబ్రోవుమీ।
నది ఇంగుధారణసన్నుతా నారా॥ నారా॥ ౧౨

తరణోపధారిణిలేదనీ సన్నిధానమెన్నడుచూడనే
కడునీదుభక్తులలోన నొక్కరిలోనుభాషితుగా నన్ను।
రొండమీదురాతియబ్రోవుమీ ఇతరంబులేదిదిసత్యమే
నడయాడనిగ్రహమానమో నారా॥ నారా॥

ఫలమూలదేహినినేనుదా బహుదుర్గుణాధిపునేనుదా
ఇవియెల్లదేవరయిచ్చినీ హృదయానకోపములెంచితన్।
నవగూడుగర్భమునందు మూగనుగొన్నయెవ్వరునెంతురో।
నవమోహనా దయజూడవే నారా॥ నారా॥

నెలకొన్నకాముకమూడులై నినుయెంచలేదని నన్నుదా
చులకంగచూడకుమయ్యవో సురరాజవందితపాద నే।
పలుకంగవింటివిలేకనీ బహుభక్తసందడినుంటివో।
లనుగన్నవా ననుబ్రోవవే నారా॥ నారా॥

మనసీతచేసినచింతలై మదిగోరినుండియుమిక్కిలిన్
జనదూషకత్వముగాగనే చరియించునేరములన్నియున్।
ఇనమంచుభంగినిచేసినా హృదయంబునందుననుండియున్
ననువంటిధీనునిబ్రోవవే నారా॥ నారా॥

మొలనూలుఘంటలుమిక్కిలిన్ మురిపెంపునవ్వులచందముల్ *
ఘలుఘల్లుఘల్లునవందియల్ వడిమ్రోయనాడినపాదముల్।
ఇలనిన్నుచూడగవేడుకై ఇదెనిన్నువేడితినేసయా।
ననుగన్నతండ్రివిరావయా నారా॥ నారా॥

ఇలజీవనంబులనేనహా యెన్నెన్నిసత్యముచేసితిన్
గల్లవాకిసొమ్ములకందునే కద్రోహిచింతలుచేసితిన్।
పలుమారుసేభజనంబుగా పరిహారమానునుయెంచితిన్
ననుగన్నవా ననుబ్రోవవే నారా॥ నారా॥

అనవొందనాసురబంతిని యమృతంబులియ్యగచూచినన్
పెనురక్కసాధముడప్పుడా ప్రియమందియుండినవేళన్।
ఘనచక్రధారలగొట్టియున్ ఘనుడైనదేవరయిప్పుడున్
ననుచెందుపాపముదూరవే నారా॥ నారా॥

తెలియంగనీభజనంబుచే తెలియంగజెప్పినవారికిన్
కలదన్న వేళలయందు నే కడనుండియువ్వలనుండెగా।
తొలిబుద్ధిచేతనచిత్తుడై దొరకర్మడిప్పుడు నేనయా
ననుగన్నవా నన్నుబ్రోవవే నారా॥ నారా॥ ౨౦

అగడొందుసుజ్ఞానత్వమున్ దతిదూరమొక్కగలేను నే।
మగడంగసుజ్ఞానంబు దా మరియందలంబుననీవునన్।
పొగడంగనీబటుడౌదునా పురుషోత్తమోత్తమకేశవా
నగధారణాదయచేయవే నారా॥ నారా॥ ౨౧

అలపాండుపుత్రులదేవినిన్ సభయుంబువేడినయప్పుడున్
తిలకించిమానముకావవా దృఢచిత్తవైభవమియ్యవా।
ఇల నేనుకోరినకోరికల్ ఇదినాకుయిచ్చుటపెద్దయే
ననుగన్న శ్రీహరిరోహరి నారా॥ నారా॥ ౨౨

చలమొప్పనుబ్బసవ్యాధికిన్ సహియింపజాలను నేను నా
వలనిప్పుడేమియు నేరమో వసుదేవనందనచెప్పవే।
ఇలతప్పుకార్యముచేసిన హృదయంబువేడితినిప్పుడున్
నాపెన్నిదానను బ్రోవవే నారా॥ నారా॥ ౨౩

పాపంబుతాటంగొనెట్టివో పరియంగితంబులునెట్టివో
కోపంబుచూపకమేన నే కుటిలాత్మదేహిని నేనయా।
ఆపన్నిరక్షితుడైనవనిన్ సభయుంబువేడితినిప్పుడున్
నాపెన్నిదానను బ్రోవవే నారా॥ నారా॥ ౨౪

తొలికర్మబంధములెల్లదా తొలగంగచేసియునిప్పుడున్
ఇలజన్మవకాటయుచేసియున్ నిలయొక్క నేరము లెంచదో।
పలుకంగ నేమియుచేయునా బవపుణ్యకర్తవునీవుదా
ననుగన్న శ్రీహరిరోహరి నారా॥ నారా॥ ౨౫

మదినెంచుకార్యము గ్రక్కునా మరియున్న వేళలాయందునా
కొదవైనవేళలయందునీ గుణమెంచియుత్తరుగానవా।
హృదయంబునెట్టిదొయైననీ హితమెంచినన్నుబ్రోవవే నది
యిందుధారులసన్నుతా నారా॥ నారా॥ ౨౬

ఫలమేమి యీనరజన్మమో బహుకాలమంబున నేమదా
నెలకొన్న పక్షులమైనయా నిజవృక్షులు పుట్టకైనవా।
పొలుపొందుపుట్టక పుట్టుకై పురుషార్థమేమియుగల్గెనో
ననుగన్నవా నన్నుబ్రోవవే నారా॥ నారా॥

పనిబూనినాథయ భక్తిచే భజనంబుచేసినవత్తువో
యనుపొందనీకును దాసుడై యతినిష్ఠనుండినవత్తువో।
మను జేశ నాకోరమియ్యవే మదినిన్ను సన్నుతిచేతును
ననుగన్న తండ్రివి రావయా నారా॥ నారా॥

ఇల నాలుబిడ్డలుసంపదల్ ఇదినీవుగల్గగ చేసియుం
నెలకొన్న భక్తినినిన్ను నే నిజమెంచగాదనునన్న నా।
కలికాలరక్షణమెంచినన్ కరుణించకర్తవునీవుదా
ననుగన్న శ్రీహరిరోహరి నారా॥ నారా॥

యేజాతియైననువారుదా హృదయంబునిల్వనివారు నీ
తేజానుపుణ్యమురూపముల్ దర్శింపచేయనిదేవుని।
రాజాంగరాజసమెల్లనీ రామావతారములాయెగా
నాజాంబవంతునియల్లుడా నారా॥ నారా॥

అనువొంద నేనుతియింతునో యపుడొక్క రీతిగనుందునో
మనసందు ధ్యానముచేతునో మరియొక్క చింతలనుందునో।
పనిబూని నేనినుయిప్పుడే భజనంబుచేసెద నేనయా।
నన్నుబ్రోవవేహరిరోహరి నారా॥ నారా॥

కలికాలమందునుపాపముల్ కడుకోయ నేరవినీవుదా
తిలకించినీనిజరూపముల్ దర్శింపచేయకయుంటివో।
ఇలనిన్ను వేడినజిహ్వదా ఇతరంబుగోరదునెప్పుడుం
లనుగన్నవా నన్నుబ్రోవవే నారా॥ నారా॥

కలనైనకొండెముచెప్పినన్ కపటంబుపుట్టకమానునే
ఇలనిన్ను వేడినమిక్కిలిన్ హితమైనదాసునిచేసి నా।
వలనుండుదుర్గుణమెల్లయున్ వనజాప్తవంతుని జేయవే
ననుగన్న శ్రీహరిరోహరి నారా॥ నారా॥

దానంబుముక్తి శివలోకములు తగయజ్ఞకర్మములాదిగా।
భువనంబు రాజులు నేలినన్ పూజింప నేర్చినవాకిన్
ఇల శిలయి స్త్రీవి నేలవా హృదయంబులోనినునమ్మినా
సానందగోపురమాత్రమో నారా॥ నారా॥ ౩౪

మదిగోరిచేసినపాపముల్ మదివిన్నదోషముకన్నులం
గుదికొన్నదృష్టినిచేరునా కొదవెల్లతీరగతీరునా।
యెదురంగవచ్చియునిల్వవో ఇనవంశపావనమూర్తివా।
నదియిందుధారణసన్నుతా నారా॥ నారా॥ ౩౫

పగవాడుయాగ్రహలేదునా పరికించికర్మములందునా
యెడనొందచేసినవ్యాధినా యతిఘోరతాపములైవదా।
ఖగవాహననుచేరనన్ కరుణింపనీవునునుండగా
నకధారణాననుబ్రోవరా నారా॥ నారా॥ ౩౬

సనకాదియోగులుమిమ్మనున్ నుతియింపజాలనివారిలో
పనిబూనినీనిజమంత్రముల్ పఠనంబుచేయగనేరనే।
వినవయ్యనీపదపద్యముల్ వినుపింపబూనితినింతయున్
ననుగన్నశ్రీహరిరోహరి నారా॥ నారా॥ ౩౭

కపులెల్లపమ్మతిగాగనే ఘనమూర్ఛలక్ష్మణయుక్తమై
వివరింపజాలనినిన్నుదా వినుతింపచేసినదేవరా।
భువినిన్నుసత్కృపులాదిగా బుధులెల్లమెచ్చగచేయరో
నవమోహనా భవభంజనా నారా॥ నారా॥ ౩౮

ఇభచర్మధారణనీవుదా ఇనమత్స్యసంభవునీవుదా
సుభవేదసారమునీవుదా సురకోటిముఖ్యుడునీవుదా।
అభయంబులీయనునీవుదా అఖిలాండకోటియునీవుదా
స్నభమండలాకృతమోన్నమో నారా॥ నారా॥ ౩౯

తలిదండ్రిబాసినబాలులం దయబ్రోవుకర్తవునీవుదా
యలబంధువర్గములేమికిన్ ననువొందనుండిననీవుదా।
ఇలధీనరతుకనీవుదా హృదయంబునుంచిననేనయా
ననుగన్నవా ననుబ్రోపవే నారా॥ నారా॥ ౪౦

తగమందుధర్మములందుదా తగనీతిబోధించినవాడవై
పగలందుదుగ్ధదకేళిలో బహులీలనుండినవాడవై।
జగమందుపాపవుబుద్ధినై జనియించియుండినవేనయా
వగధారణానను బ్రోవవే నా రా॥ నా రా॥

ఇరవొందనాహృదయంబులో నిరతంబుకోరికలేదునీ
చరణంబులేమిదిమిక్కిలిగా సౌభాగ్యసంపదలంచునే।
సెరనమ్మినానిదిసత్యమే నిజమెంచివేడిననేనయా
నరసన్నుతానను బ్రోవవే నా రా॥ నా రా॥

శిలచేసిమ్రొక్కుటసేయనా జనచింతిచంచలమొకగా
కందన్నమ్రేకునభక్తియో ఘనులైనసజ్జనులందుగా।
సెలకొన్న దేవుడగానసే నిజమెంచివేడిననేనయా
నరసన్నుతానను బ్రోవవే నా రా॥ నా రా॥

వటబీజమెంతయుదారిచే వటపత్రబాహువుచెంతనే
నిటమీదనీకథకంటనగా నినుమంతచూచినజాలునే।
వటుగానినీవనివేడునే నభయంబువేడెదనేనయా
నగసన్నుతానను బ్రోవవే నా రా॥ నా రా॥

పనిబూనివానయులేమిచేగా నైపెరెండివాడినయప్పుడే
ఘుమ్మేఘధారగలగ్గియుగా కడుసంభ్రమించినరీతిగా।
నినువేడికోరితినిప్పుడుగా నిజమాటచేసియుమిక్కిలిగా
ననుబ్రోవవే హరిరోహరి నా రా॥ నా రా॥

మున్దెంచుపుట్టినవాడనో ముదమందిభక్తులయిండ్లలో
యుందెంచువ్యాపకలీలలై హితబుద్ధినుండినవాడవై।
యెందెందుకర్తవుగానినిగా నభయంబువేడితినిప్పుడుగా
నన్నందుమీకృపచూడుమీ నా రా॥ నా రా॥

శిశువైనందునియింటలో నీవున్నవేళలయందునీ
రూపెల్లదాల్చియుమిక్కిలిగా రూఢింపముగ్ధకపాలుడై।
శిశువైగొల్లలయిండ్లలో మరివెన్నదొంగయునీవుదా
నాపట్టినీనిజమియ్యవా నా రా॥ నా రా॥

పనిబూనిరాధయుమిక్కిలిన్ పసిబండిలాటియాపక్కలో
నినుపర్యాశింపగ చేసియున్ నెలకొన్న ప్రేమయునీవుదా।
చనులంటికూడితివేకదా సర్వజ్ఞమూర్తియునీవుదా
ననువంటిపచాధునియందుదా నారా॥ నారా॥ ౪౮

తలచిక్కవాసినమిక్కిలిన్ తలపోయుసుగ్గంధంబులై
నెలకొన్నచీమిడినెత్తురున్ నిజధారకోతలపుట్టకల్।
ఇలకోమలాంగులయిండ్లలో కాపుండియుండిన నేవయా
ననుగన్నతానను బ్రోవవా నారా॥ నారా॥ ౪౯

పరవాసుదేవుడునీవుదా బహురూపధారివినీవుదా
నిరతంబునీభజనంబులై నిజభక్తవత్సలనీవుదా।
అరయంగ వేదమునీవుదా అఖిలాండకోటివినీవుదా
నరసన్నతానను బ్రోవవే నారా॥ నారా॥ ౫౦

పరచింతలాపినమిమ్ముదా భజనంబుచేసినవారలో
దమకించివచ్చివ బ్రోవవే దృఢచిత్తవైభవమియ్యవా।
కర మొప్ప దేవరపాదముల్ కరుణింపనన్నను బ్రోవరా
వరసన్నతానను బ్రోవరా నారా॥ నారా॥ ౫౧

అనువొందసంభరవీధిలో యటవచ్చుగంధర్వుండుదా
వోనరంగనీమృదుదోసిటన్ వుమియంగనీవునుమిక్కిలిన్।
పనిబూని బ్రోచినదేవరా భయభక్తినిన్నును వేడగా
ననుపంటిదీనుని బ్రోవవే నారా॥ నారా॥ ౫౨

మదికోరిచేసినపాపముల్ మరివీడదందురుపెద్దలున్
కదనంబులో దొకపెద్దయా ఘనభీష్మమౌఘులజంపనీ।
ఘదియందు కాసినదేవరా ఇదియోటమీకునుచెల్లునా
వదియిందుధారణసన్నతా నారా॥ నారా॥ ౫౩

కటునంబుగూడినవ్యాధిచే ఇకనమ్మరానిదిదేనామో
పుడమందుపుట్టుకచేసియున్ పురుషార్థవైఖరియేమినా।
యొడనందుపాపము బాపినీ హితమైనదాసునిజేయుమీ
నడయాడువిగ్రహమోనమో నారా॥ నారా॥ ౫౪

తలపోయ సంసారాంధునై తగుభక్తి తోత్రము మెచ్చనై
ఇలచంచలంబులనున్న నా హృదయంబు నిల్పగనున్న నా।
వల కోరమెంతయు కాకినీ పరభక్త దాసుని జేయుమీ
ననుగన్న శ్రీహరి శౌరి నారా॥ నారా॥

కలకొన్న క్రూరము చేతనీ పెదచింతనుండిన వారిలో
కలయంగ నీకృప నన్ను నా దూరదనీవును గాను హా।
కలహాపత్స్యాయము జన్మకైదై కదునిన్ను వేడిన నేనయా
నన్ను బ్రోవుమీ దయచూడుమీ నారా॥ నారా॥

ప్రాయంబు చిన్నయై వాడనై బహులీలలుండిన వేళలన్
మీయున్న నోరును చూచితు మ్మిమియంగ చేసిన యప్పుడున్
నాయన్న లోకములన్ని నీ అప్పుడుండ దూచిన దేవరా
నాయందు మీ దయచూడుమీ నారా॥ నారా॥

పనిబూని నీ భజనంబులే పఠనంబు చేసిన వారిలో
నిసురమ్ము పొమ్మనువారు దా నిజమందు తెల్పిన గాని నే।
మును నీవు నారదు వెంటనే ముదమందు గీవును వుండవే
నావంటి దీనుని బ్రోవవే నారా॥ నారా॥

ఇతవొంద భక్తిని నిన్ను దా హృదయంబు నిల్పిన వారిలో
పరికింప పాండవపక్షమై పదకొండ క్షోణుల చంపవా।
మరి నిన్ను నమ్మిన కర్మముల్ తొలగింప వోనను గావవే
పరసన్నతా నను బ్రోవవే నారా॥ నారా॥

మును జెలనీవును కానలన్ మరి సంచరించిన వేళలన్।
పనిబూని బోయది యొంగిలా ఫలమంత తృప్తియు బొందినా
నను వొందదానిని మెచ్చి నీ యభయంబులిచ్చిన దేవరా
నను వంటి దీనుని బ్రోవవే నారా॥ నారా॥

తన తల్లి తండ్రియు తండ్రి దా కన్న ప్రేమ పెంచియు గాన నే
పనిబూని చేసిన పాపముల్ పరిహారమాటయు చేయవే।
వినునీవు కర్తవు గాగనే వినుతింప బూనితి నెంతరో
నన్ను బ్రోవ దేవా శౌరి నారా॥ నారా॥

ధరనిన్ను శ్లోకంబులు పేర్మి పెద్దలు వర్ణించుచున్నారు నే
వరదుండగ ప్రశ్నములందు దా ననువొందవారియు బ్రోవకే।
నిరతంబుగనీ పదపద్మముల్ శరణమ్ము వేడిన సేవయా
నరకున్న తావారిరో హరి నారా॥ నారా॥ ౬౨

నీకన్న దేవుడు లేడు నే శరణమ్ము వేడితినిన్ను దా
చేకొన్న ప్రేమను శ్రీమన్నో శ్రీపా స్తరాంచనమియ్యవే।
రాకున్న నిన్నను విడుతునా రాధా మనోహర నీవు నా
కొన్న వాడ వేరావయా నారా॥ నారా॥ ౬౩

యును వేద శేదని నీవుమా శ్రుతులు చంబు లెంచిన వాదవో
నిను గోరు పెద్దలు చిత్తముల్ నిజమంచు నేరని నిన్ను దా।
అనుమాన సంగతులందు దా అభయంబు లియ్యక నుందురా
కను బ్రోవవే హరి రోహరి నారా॥ నారా॥ ౬౪

చందంబుల తక్షణయుక్తమై సమకూటపద్మములందు నే
వందంబు తేర్పడ చెప్పనే న స్వాండ గానని దేవరా।
నిందింపగా శతకంబులో నిజమూర్తి పంతములందు మీ
రందంబు మీరగ బ్రోవుమీ నారా॥ నారా॥ ౬౫

దాపున్న పెద్దల కెల్లనీ దయ చేసి పల్కియు మిక్కిలిన్
రూపెల్లపాపము దేహమే రూపించియుండిన సేవయా।
గోపుణ్యమార్గము లెల్లనా ఏకాదశీ ఫలమియ్యవే
నాపుణ్యమూర్తివి దాన్నమో నారా॥ నారా॥ ౬౬

రేపల్లె వాడవు నీవు దా నిజమున్న దిక్కెల లోదనున్
రూపెల్ల చూడగ మిక్కిలిన్ రూపించి వేడితి నిప్పుడున్।
నాపన్న రక్షక రావయా హరికృష్ణ నీవుకు రావయా
నారా॥ నారా॥ ౬౭

చెల్లమద్ది కాయలు సందెలుం చెలువొంద పాపటమిక్కిలిన్
రద్ది తేజమిప్పుడు హేమునీ రాజిల్లు నీవును మెల్లనే।
భువి దోషముండిన రీతినిన్ పాలుపొందరి నన్ను నుమాడగా
నవనీత చోరుడ రావయా నారా॥ నారా॥ ౬౮

ఇల జీవదేవుడు నీవుగదా హీనదాసుల కర్తవు నీవుగదా
కలవన్ని చేయుటను నీవుగదా కరుణాపయోనిధి నీవుగదా।
నెలకొన్న భక్తి నిన్నుగదా శరణమ్ము వేడిన నీవుగదా
ననుగన్న వానను బ్రోవవే నా॥ నా॥

గిరులందు తోచను నీవుగదా గ్రహములందు తోచను నీవుగదా
నరయంగ కారణభూతముల్ నటులిచ్చు తోచను నీవుగదా।
నిరవొందని భజనంబులకు ఇదొవచ్చి నాపని రావయా
నరసన్ను తాహరి ఓహరి నా॥ నా॥

వర దేవుడైన నరజన్మమై తను దేవపుత్రుడవైనమా
ఇరవొందవందుని యింటిలో ఇలయుచ్చునుండిన రూపునా।
పరికింపనీవును భక్తులకు పాలించ దేవుడవైనమా
నరసన్ను తానను బ్రోవవే నా॥ నా॥

ఇలజన్మపాటయు నేనుదా మొన్నెన్ని కర్మము చేసితా
పలుమాయనీబుధులందు నే బహుపాపకష్టముడైన నా।
నెలకొన్న ప్రేమకు నన్నుదా నిజభక్తి పాటయు చేయకే
ననుగన్న శ్రీహరి ఓహరి నా॥ నా॥

పరచాత లేకయు మిమ్ముదా భజనంబు చేసిన వారిలో
తిరుకచ్చినంబిని బ్రోవరా వృషభద్రి వైభవమియ్యవా।
వరమొప్పు దేవర పాదముల్ కడుభక్తి వేడిన నిప్పుడున్
నరసన్ను తానను బ్రోవవే నా॥ నా॥

కలికాలజన్మములందు నా కపటంబు విచ్చలమోక దా
వెలయంగ నీ శుభనామముల్ వినుతించువారలయందు నా।
వెలకొన్న దేవుపటించుమీ నిజభక్తి వేడిన నిప్పుడున్
ననుగన్న వానను బ్రోవవే నా॥ నా॥

కనుసన్న చేసియు ముక్కలిడి కడుజాలపయ్యపముందునా
జనులందు చూపులనిల్పవా తరిచింత విభ్రమపాటయున్।
పనిబూని కొత్తురదిల్చినా పరభావములోలందునేనరూ
నను బ్రోవవే హరి ఓహరి నా॥ నా॥

నినునమ్మి భక్తుల కెల్లనా నిజమైన దైవము నీవుదా
ఘనులందు చూడగ శేషుని గరుడేంద్ర వాహన రూఢమై।
యను వొందవేగ మిరావయా యభయంబు లియ్యగ నిక్కలిన్
నన్ను బ్రోవవె హరి శ్రీహరి నారా॥ నారా॥

తలపోయ నాకు దిక్కుండు మాధవుడైన కృష్ణుడు నీవుదా
చిలపోశ్రీ గోకులమందునా పంచితి మాలి కానీవుదా।
ఇలనీ వేదిక్కు నియొంచినా హృదయంబులో నిను నమ్మినా
నను గన్న వాని నన్ను బ్రోవవే నారా॥ నారా॥ ౯౧

రోగంబు చేమది మొత్తమై రూఢించి వేడిన నిప్పుడున్
వేగంబె నాదు నురోగముల్ వీడంగ చేసిన నీవయా।
భోగేంద్ర వందిత పాదనె భువినందు భక్తుడ నాదునే
నాగంబరాదర సన్నుతా నారా॥ నారా॥ ౯౨

ఇలయందు నీకథ యందుదా ఇతిహాస వేదములందుదా
పలుమారు నీ గురి పాలనల్ ఫలమెల్ల చెప్పగ నేనుదా।
తిలకించి దేవర పాదముల్ దృఢమెంచి వేడితి నిప్పుడున్
నను గన్న వాని నన్ను బ్రోవవే నారా॥ నారా॥ ౯౩

తెలివొంద మిక్కిలి తేజమై శేషాచలంబున నీవుదా
వెలకొన్న లక్ష్మీ నాయకా నిను సన్నుతింపగ నేర నే।
కులదైవమే నను మిమ్ముదా కృపనేలు దేవుడవైన నన్।
నను గన్న శ్రీహరి శ్రీహరి నారా॥ నారా॥ ౯౪

నీదాసులైన తు బంటులై నిను వేడు పెద్దలు నెంచుకో
పారాడు పాపము గానునా వలనాదు నేరము లేదయా।
నాద్యాగముంచి బునిన్నుదా వినుతింపజాల నువీనులన్।
ఓదార సన్నుత ఓ మహా నారా॥ నారా॥ ౯౫

ఇలయందు మలో భులకూడిన హృదయంబు దరిచలమైన నా
వలనుండు దుఃఖము మించగా వలదంచు మాధవ కృష్ణనే।
పలుమారు నీ పద పద్మముల్ భజనంబు చేయగ నేర నే
నను గన్న వాని నన్ను బ్రోవవే నారా॥ నారా॥ ౯౬

లోకంబు దేవుడు నీవుదా లోకంబులోకులకారుదా
శేషన్న నేనుతియింతునే నిజమెంచ దేవుడు నీవుదా।
శ్రీమత్తులోలుడ నేనయా నగదారణా నను బ్రోవవే
నారా॥ నారా॥

ఇల తేళ్ళమైవటపత్రమై యిభరాజరక్షక నీవుదా
ఇలమీద నేళయనంబునై యఖిలంబు నేలిన దేవరా।
వల నేరమేమని వేగమే వరమియ్యవేమయ నీవుదా
ఇలనిల్వ దేవ నమోనమో నారా॥ నారా॥

ఆత్రేయగోత్రము వృద్ధిగా ఆదూరియుం బెరుమాళ్ళకుం
పుత్రుండు కృష్ణుడు మిక్కిలిన్ పొగడంగ దేవరపాదముల్।
నిత్యంబుగా వరమియ్యవా నిజభక్తినీ దయచేయవే
వరసన్నుతా నను బ్రోవవే నారా॥ నారా॥

పలుమారు నీ భజనంబులై పఠనంబు చేసినవారికిన్
కులగోత్రవృద్ధియు మంచిసద్గుణపుత్రవర్గములియ్యవే।
విలసిల్లుచుండుచు మిక్కిలిన్ విజయంబు చేకొనియుందువో
ననుగన్న శ్రీహరిశోహరి నారా॥ నారా॥

జంటనారాయణశతకము సంపూర్ణము.

శ్రీశారదాముద్రాక్షరశాల, చిత్తూరు.